# January-2021

శుక్రవారం, జనవరి 1, 2021

## రాస్ కృషి విజ్ఞాన కేంద్రం స్వచ్ఛతా పక్షోత్సవాలు



యర్రవారిపాళెం, డిసెంబర్ 31(ప్రుదయం ప్రతినిధి). రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద యర్ర వారి పాళెం మండలం లోని ఉదయ మాణిక్యం పంచాయతీ గడ్డం వారి పల్లి హరిజన వాడ మరియు నగరి హరిజన వాడ రైతలకు బ్యాటరీ సామర్థ్యం గల స్ప్రేయర్ మరియు పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కే వి కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్స సి, ఎస్ టి సబ్ ప్లాన్ ద్వారా పంపిణీ చేసిన స్ప్రేయర్ లు గ్రామంలోని రైతులు బాధ్యత గా జాగ్రత్తగా వాడు కోవాలని సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న వివిధ రకాల పంటలు లో వచ్చే తెగుళ్ళు, పురుగుల గుర్తింపు లక్షనాలు వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 16 నుండి 31 వరకు అనగా 15 రోజులు పాటు స్వచ్ఛత పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏ. బి. శ్రీలత, సుధాకర్, రామ్ కుమార్ , రైతులు పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు 37/53

## సాగు పద్ధతులపై అవగాహన



టమాట మొలకలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

భాకరాపేట: వాతావరణ అనుకూలత, వినూత్న వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులను పొందవచ్చని రాస్-కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్ పేర్కొన్నారు. గురువారం చిట్టెచెర్ల గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా నిక్రా పథకంలో చేపట్టిన పంటల సాగు ప్రదర్శన క్షేత్రాలు, అనుకూలమైన వంగడాలైన ధరణి, వేరుశనగ, టమాట అర్కా సామ్రాట్, చామంతి సాగు మామిడి, డ్రమ్‌సీడ్ వరి సాగు, అంతర పంటల విధానాలను వివరించారు. తెగుళ్లను తట్టుకునే అర్కా సామ్రాట్ రకం టమాట నారు మొక్కలను రైతులకు అందజేశారు. శాస్త్రవేత్తలు శ్రీలత, రాముకుమార్, చిట్టెచెర్ల, డి.సొండ్లపల్లె పంచాయతీ రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడి

నింద్ర: సమగ్ర సస్యరక్షణతో వంగలో అధిక దిగుబడులు సాధ్యమని తిరుపతి రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని అగరంపేట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు వంగసాగు, యాజమాన్యంపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొవ్వ, కాయ తొలుచు పురుగు కారణంగా సుమారు 60 శాతం పుచ్చులు ఏర్పడి కాయ నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. దీని వల్ల రైతులు నష్టపోతున్నార న్నారు. కేవీకే తరపున సమగ్ర సస్యరక్షణపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించి లింగార్షక బుట్టలు, వేపనూనె, జీవ సంబంధిత మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ పద్ధతుల వల్ల నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని తెలిపారు.

సాక్షి చిత్తూరు Thu, 21 January 2021 https://epaper.sakshi.com/c/57871

Main Edition | CHITTOOR | SUN MAG

## రైతులకు నువ్వులు పంపిణీ

రేణిగుంట, న్యూస్‌టుడే: ఆహార భద్రతా పథకంలో భాగంగా నువ్వులు పంపిణీ చేసినట్లు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కేవీకేలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైడిపల్లె, తడుకు గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్ పాల్గొన్నారు.

## రాస్ కేవికేని సందర్శించిన కర్ణాటక రైతులు

**రేణిగుంట జనవరి 22 (ప్రభ న్యూస్):** కర్ణాటక రాష్ట్రం రామ్ నగర్ జిల్లా మగాడి మండలానికి చెందిన సుమారు 40 మంది రైతులు కరకంబాడి వద్ద గల కృషి విజ్ఞాన కేంద్రం శుక్రవారం సందర్శించినట్లు శాస్త్రవేత రాము కుమార్ తెలిపారు. రైతు విజ్ఞాన యాత్ర కార్యక్రమం ద్వారా రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన కర్ణాటక రైతులకు రైతుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. పట్టు శాస్త్రవేత డాక్టర్ పద్మజా మాట్లాడుతూ మల్బరీ పంట సాగు మెలుకువలు పట్టు పురుగుల పెంపకం ఔషధ మొక్కల ఉపయోగాలు గురించి వివరించారు. సేద్య విభాగం శాస్త్రవేత డాక్టర్ దివ్య మాట్లాడుతూ వ్యవసాయంలో భూసార పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వానపాముల ఎరువుల ఉత్పత్తి కేంద్రాన్ని భూసార పరీక్ష కేంద్రాన్ని కూరగాయుల ఔషధ మొక్కల నర్సరీ క్షేత్రాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత డాక్టర్ శ్రీలత, వ్యవసాయ అధికారులు రాజశేఖర్, కిరణ్, రూపా పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత రాము కుమార్



## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

రేణిగుంట, జనవరి 7: పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతిలను అనుసరిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం అంజనేయపురం సమీపంలోని కేవీకేలో గురువారం తిరుపతి, శ్రీకాళహస్తి డివిజన్‌ల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామీణ వ్యవసాయ సహాయకులకు వివిధ పంటలు, యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, మల్లికార్జునయ్య, భాస్కరయ్య, సుబ్రహ్మణ్యం, మనోహర్ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.


రైతు శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు



## సమగ్ర పోషక యాజమాన్యంతో మంచి దిగుబడులు

**నిండ్ర, జనవరి 23, (ప్రభన్యూస్)**

భారత వరిపరిశోధనా స్థానం, రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం వారు సంయుక్తంగా షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వరిలో సమగ్ర యాజమాన్యంపైనిండ్ర మండలం మంగళగిరి, అత్తూరు హరిజన వాడల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సీనియర్ శాస్త్ర వేత్త డా. ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ వరిలో సమగ్రపోషక యాజమాన్యంలో భూసార ఆధారిత ఎరువులయాజమాన్యం చాలా ప్రాముఖ్యంఅని అన్నారు. దీనివల్ల పంట పై వెచ్చించే ఎరువుల ఖర్చులో 25 శాతం ఆదా చేయవచ్చని, పంట దిగుబడిలో ప్రధాన పోషకాలయిన నత్రజని, భాస్వరం, పొటాష్‌తో పాటుసూక్ష్మ పోషకాలయిన జింకు కూడా ప్రధానమైందన్నారు. ప్రధాన పొలంలో నాట్లకు ముందుఎకరాకు20 కిలోల జింకుసల్ఫేట్‌ను కలపాలన్నారు. దీనితో పాటు యూరియా, భాస్వరం, పొటాష్‌లను కలిపి వేయరాదని అన్నారు. తక్కువఖర్చుతో వరి సాగు చేసే డ్రమ్‌సీడర్ పద్ధతి గురించివివరించి రైతులకు జింక్ సల్ఫేట్, డ్రమ్ సీడర్‌పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలుదివ్య, రాము, కుమార్, రైతులు పాల్గొన్నారు.


రైతులకుజింక్ సల్ఫేట్, డ్రమ్ సీడర్ పంపిణీచేస్తున్న దృశ్యం

Chittoor Consti...
epaper.sakshi.com



## పొలంబడిపై దృష్టి సారిద్దాం

– ఆత్మ పీడీ దొరసాని

**పుత్తూరు:** రబీలో పొలంబడి కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని.. ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆత్మ డీఆర్‌సీ, పీడీ దొరసాని సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం నగరి, నిండ్ర, విజయపురం, పాలసముద్రం, గంగాధరనెల్లూరు, ఎస్‌ఆర్‌పురం మండలాల్లోని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ సహాయకులకు, మధ్యాహ్నం వడమాలపేట, రామచంద్రాపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం, నారాయణవనం, పుత్తూరు మండలాల్లోని వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ సూచనలు, సలహాలు అందించడంతో పాటు పంటలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎరువుల యాజమాన్యంపై వివరించారు. రాస్-కేవీకే శాస్త్రవేత్త దివ్య మాట్లాడుతూ వరిసాగులో కొత్త రకం వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే పొద్దుతిరుగుడు, నువ్వులు, అపరాల పంటల సాగులో మెలకువలపై వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించేలా ప్రధానంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను నమోదు చేసుకోవడం, సరఫరా చేయడంపై శిక్షణ ఇచ్చారు. నగరి, పుత్తూరు ఏడీఏలు సౌభాగ్యలక్ష్మి, రమేష్‌రాజు, నగరిపాల్ ఏవో రాధ, ఉద్యానశాఖాధికారి బాలాజీ పాల్గొన్నారు.



## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పరిశీలన

**రేణిగుంట:** మండలంలోని కరకంబాడి సమీపంలోని కేవీకే, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, భూసార పరీక్ష కేంద్రాలను వ్యవసాయ కమిషనర్, డైరెక్టర్ అరుణ కుమార్ శనివారం పరిశీలించారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రమ్‌సీడర్ పద్ధతి, వేరుశనగలో అధిక దిగుబడులు ఇచ్చే ధరణి, టీసీజీ రకాల ప్రాముఖ్యం, పెసర, మినుము పంటల్లో పల్లాకు తెగులును తట్టుకునే [illegible]-42, టీబీజీ-104 రకాలను రైతుల పొలాల్లో ప్రదర్శన క్షేత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కేంద్రంలో [illegible] శాతాన్ని పెంచేందుకు [illegible] ఎరువుల ఆవశ్యకతను ప్రదర్శన క్షేత్రాలతో రైతులకు తెలియజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖ సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న అరుణ కుమార్



## భూసార పరీక్షల కేంద్రాల పరిశీలన

తిరుపతి(ఆటోనగర్), జనవరి 2: రేణిగుంట మండలంలోని రాస్‌కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న భూసార పరీక్షల కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్, డైరెక్టర్ అరుణ్‌కుమార్ శనివారం పరిశీలించారు. వేరుశనగలో అధిక దిగుబడినిచ్చే ధరణి, టీరక్ష్ రకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.